క్లుప్తంగా

ఉద్యోగి మృతికి సంతాపం



సత్యన్నారాయణ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సహోద్యోగులు

కంచిలి: తెలంగాణ రాష్ట్ర పరిధి నల్గొండ జిల్లాకు చెందిన బండారు సత్యన్నారాయణ 2018 నుంచి సోంపేట వ్యవసాయ సబ్‌డివిజన్ పరిధిలో ప్రకృతి వ్యవసాయ విధానం ఎన్‌ఎఫ్‌ఎంటి, మెంటర్‌గా పని చేస్తున్నారు. ఈయన ఈ నెల రెండో రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ ఈ నెల ఆరో తేదీ మృతి చెందారు. ఈయన సంతాప సభను సహోద్యోగులు ఆదివారం కంచిలి వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో ఏర్పాటు చేసి నివాళులర్పించారు. డివిజన్ పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులంతా పాల్గొన్నారు.

గురుకులాన్ని సందర్శించిన ప్రత్యేకాధికారి



సిబ్బందితో మాట్లాడుతున్న జయరాజ్

నందిగాం: నందిగాంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకులాన్ని మండల ప్రత్యేకాధికారి, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ వి.జయరాజ్ ఆదివారం సందర్శించారు. గురుకులంలో మౌలిక సదుపాయాలు, పారిశుద్ధ్యాన్ని పరిశీలిచారు. పాఠశాలలో అమలవుతున్న మెనూ వివరాలను, సమస్యలను విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈయన వెంట ఎంపీడీవో టి.రాజారావు, తహసీల్దార్ భాగ్యలక్ష్మి, ఆర్‌ఐ కిరణ్, గురుకులం ప్రిన్సిపాల్ వాణి ఉన్నారు.

పీకేఎస్ జిల్లా అధ్యక్షుడుగా ధర్మారావు

పలాస: ప్రగతి శీల కార్మిక సమాఖ్య జిల్లా కమిటీ అధ్యక్షునిగా బొడ్డపాడు గ్రామానికి చెందిన మద్దిల ధర్మారావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పలాస మండలం బొడ్డపాడు గ్రామంలో ఆదివారం ప్రగతిశీల కార్మిక సమాఖ్య జిల్లా మహాసభ జరిగింది. రాష్ట్ర, జిల్లా నాయకుల సమక్షంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో మొత్తం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షునిగా కారి పురుషోత్తం, జి.కూర్మారావు, ప్రధానకార్యదర్శిగా పుచ్చ దుర్యోధనరావు, సహాయ కార్యదర్శిగా కుత్తుం ఢిల్లీరావు, మామిడి గణపతి, కోశాధికారిగా దేవాడ నారాయణమూర్తి, కార్యవర్గ సభ్యులుగా మజ్జి పాపారావు, ఎం.రాజారావు, ఎస్.ఈశ్వరరరావు, అందాల కోటి, తెలుకల రుషీకేశ్వరరావు, బి.మోహనరావు నియమితులయ్యారు.

క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షుడిని కలిసిన అవినాష్



జాన్‌వెస్లీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న అన్వేష్

ఇచ్ఛాపురం: వైఎస్సార్‌సీపీ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షుడిగా ఎన్నికైన జాన్‌వెస్లీని జిల్లా అధ్యక్షుడు ప్రత్తి అన్వేష్ విశాఖపట్నంలో ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. జిల్లాలో ఉన్న క్రిస్టియన్ల అభివృద్ధికి పాటుపడాలని రాష్ట్ర అధ్యక్షులు సూచించినట్లు అన్వేష్ తెలిపారు.

చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలి



గ్యాంగ్‌స్టర్ ట్రైలర్‌నిరిలీజ్ చేస్తున్న సీఐ చిన్నంనాయుడు

ఇచ్ఛాపురం: యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండకపోతే బంగారు భవిష్యత్‌ నాశనమవుతోందని స్థానిక సీఐ మీసాల చిన్నంనాయుడు అన్నారు. సమాజంలో యువత చెడువ్యసనాలు, మాదకద్రవ్యాలు, మత్తుపదార్థాలకు బానిసై భవిష్యత్‌ను ఎలా నాశనం చేసుకొంటున్నారో అనే కథాంశంతో ఇచ్ఛాపురం పట్టణానికి చెందిన యువకుడు ఇ.రవికుమార్ రెడ్డి దర్శకత్వంలో నిర్మితమైన 'గ్యాంగ్‌స్టర్'అనే చిత్రం ట్రైలర్ రిలీజ్ కార్యక్రమాన్ని శనివారం సీఐ చేతుల మీదుగా నిర్వహించారు. ఈ నెల 13వ తేదీన చిత్రాన్ని రిలీజ్ చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. సమాజానికి ఉపయోగపడే మంచి కథాంశంతో చిత్రాన్ని తెరకెక్కించిన యూనిట్ సభ్యులంతా పురపాలకసంఘానికి చెందిన యువకులు కావడం అభినందనీయమన్నరు. కార్యక్రమంలో చిత్రం యూనిట్ సభ్యులు తేజ (హీరో), నవీన్‌లక్ష్మణ్ (మ్యూజిక్), తేజ, శాంతికుమార్, ఉప్పాడ దుర్గాప్రసాద్, రాజా ఉన్నారు.

కొలువుదీరిన లంబోదరుడు

గణపతి నవరాత్రి ఉత్సవాలు శనివారం నుంచి వైభవంగా ప్రారంభమయ్యాయి. ఊరూరా లంబోదరుడు కొలుదీరాడు. ఉత్సవ కమిటీలు మండపాలను పోటాపోటీగా ఏర్పాటు చేసి పెద్దపెద్ద విగ్రహాలను ప్రతిష్టించారు. పర్యావరణ ప్రేమికులు మట్టి విగ్రహాల ఏర్పాటుకు ప్రాధాన్యం ఇచ్చారు. విద్యుత్ దీపాలతో మండపాలు కళకళలాడుతున్నాయి. ఇళ్లల్లో కూడా పార్వతీ తనయుడి పూజలను భక్తిశ్రద్ధలతో చేసుకున్నారు. అయితే ఉత్సవ సందడిపై వరుణుడు నీళ్లుచల్లాడు. శనివారం సాయంత్రం నుంచి కురుస్తున్న వర్షాలతో సాంస్కృతిక కార్యక్రమాలకు అంతరాయం కలిగింది.

–సాక్షి నెట్‌వర్క్



కంచిలి: మఠం కంచిలిలో పూజలందుకుంటున్న వినాయకుడు



పలాస: మామిడిపల్లిలో పూజలందుకుంటున్న వినాయకుడు



కంచిలి: స్టేట్ బ్యాంకు కూడలిలో కొలువైన 13 అడుగుల గణనాథుడు



వజ్రపుకొత్తూరు: కణితివూరులో గణనాథునికి కమిటీ సభ్యుల పూజలు



టెక్కలి: పాత జాతీయ రహదారిలో విజయగణపతి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



కాశీబుగ్గ: తిలక్‌నగర్‌లో కొలువైన 21 అడుగుల వినాయకుడు



కాశీబుగ్గ: సూదికొండ వేంకటేశ్వర కాలనీలో శివయ్యతో కలిసి విఘ్నేశ్వరుడు



సోంపేట: జామి ఎల్లమ్మ దేవాలయం వద్ద కొలువైన వినాయకుడు



సోంపేట: జంకిభద్ర కొత్తవీధిలో..



సంతబొమ్మాళిలో కొలువుదీరిన 12 అడుగుల గణనాథుడు



టెక్కలిలో లక్ష్మీ నృసింహ ఆలయ ప్రాంగణంలో పర్యావరణ ఆదిదేవుడు



నందిగాం: కారిగుడ్డి వీధిలో వినాయకుని దర్శించుకున్న ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి



వజ్రపుకొత్తూరు రూరల్: నువ్వలరేవులో పూజలందుకుంటున్న మట్టి వినాయకుడు



కవిటి: కవిటి పెద్దవీధిలో కొలువైన వినాయకుడు



కవిటిఃబొరివంకలో గణపతిని దర్శించుకున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు



ఇచ్ఛాపురం రూరల్: లొద్దపుట్టి అంబుగాం వీధిలో మలేషియా కుమారస్వామి అవతారంలో గణేశుడు



ఇచ్ఛాపురం: ప్రభుత్వ ఆస్పత్రి రోడ్డులో కొలువుదీరిన వినాయకుడు



కోటబొమ్మాళి: దంత గ్రామంలో పూజలందుకుంటున్న పది అడుగుల గణేశుడు..

నేత్రదానంపై అపోహలు తొలగిద్దాం

టెక్కలి: నేత్రదానంపై ఉన్న అపోహలను తొలగించేందుకు చైతన్యవంతమైన కార్యక్రమాలు నిర్వహించాలని ఆఫ్తాల్మిక్ అధికారి బి.జె.ఎస్.ప్రసాదరావు సూచించారు. జాతీయ నేత్రదాన పక్షోత్సవాల ముగింపు సందర్భంగా ఆదివారం టెక్కలిలో ప్రజా చైతన్య కళా సమితి భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఒకరి నేత్రదానంతో మరో ఇద్దరికి చూపు అందించవచ్చన్నారు. కాల్చి బూడిద చేసే కన్నా కార్నియా దానం ఎంతో మిన్న అన్నారు పట్టణానికి చెందిన ప్రజా చైతన్య కళా సమితి ఆధ్వర్యంలో టెక్కలి పరిసర ప్రాంతాల్లో 50 మందితో నేత్రదానం చేయించి 100 మంది కళ్లల్లో వెలుగులు నింపడం ఎంతో గొప్ప విషయమని ప్రసాదరావు గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎ.చిట్టిన్న, టి.భాస్కరరావు, చిలుకు కృష్ణారావు, ఆర్.వి.రమణమూర్తి, జి.మోహన్‌రావు, డి.పాపారావు, ఎస్.లక్ష్మినారాయణ, ఎం.జగన్నాథరావు, బి.శేషగిరి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆప్తాల్మిక్ అధికారి ప్రసాదరావు

వరద ఉధ్ధృతి పరిశీలన

కాశీబుగ్గ: పలాస మండలం కంబిరిగాం వంతెన వద్ద వరద తీవ్రత ను మండల అధికారులు ఆదివారం సా యంత్రం పరిశీలించారు. ఆంధ్రా-ఒడిశా సరిహద్దులో ఉన్న మహేంద్రగిరి పర్వతాల నుంచి వచ్చిపడుతున్న వరద వరహాలగెడ్డలో చేరడంతో అధికారులు పరిశీలించారు. కంబిరి గాం, బ్రాహ్మణతర్లా వంతెనలపై నీరు ప్రవాహించే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తహసీల్దార్ సత్యం, ఎంపీడీవో రమేష్ నాయుడు ఉన్నారు.

విద్యారంగ సమస్యలపై అలుపెరగని పోరాటం

టెక్కలి: విద్యా రంగంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేత, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) అలుపెరగని పోరాటాలు చేస్తోందని ఆ సంఘం జిల్లా సహాధ్యక్షుడు కె.దాలయ్య, జిల్లా కార్యదర్శి బి.శంకర్‌రావు అన్నారు. ఆదివారం టెక్కలి మెయిన్ స్కూల్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఒక వైపు విద్యా రంగ సమస్యలు, మరో వైపు ప్రకృతి విపత్తుల్లో సైతం యూటీఎఫ్ అండగా నిలుస్తోందన్నారు. ఉపాధ్యాయుల సమస్యలపై భవిష్యత్‌లో చేపట్టనున్న పోరాటంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. అలాగే నవంబర్ నెలలో మందసలో జరగనున్న జిల్లా మహాసభలు, డిసెంబర్‌లో కాకినాడలో జరగనున్న రాష్ట్ర స్వర్ణోత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షునిగా ఎం.కుమారస్వామి, అధ్యక్షునిగా పి.గణపతిరావు, ప్రధాన కార్యదర్శిగా టి.వైకుంఠరావు, కోశాధికారిగా ఆర్.విజయకుమార్, సహాధ్యక్షులుగా ఎన్.ప్రభావతి, డి.పాపారావు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో పి.ధర్మారావు, ఎస్.రాంబాబు, బి.వెంకట్రావు, సిహెచ్.శ్రీనివాసరావు, సత్యన్నారాయణ, అబ్బాస్ అలీ, వై.గణపతిరావు, బాపూజీ, బి.లత, రమేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న యూటీఎఫ్ నాయకుడు ధర్మారావు

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- అధికారులు సూచన
- పలు ప్రాంతాల్లో పర్యటన

వజ్రపుకొత్తూరు/ వజ్రపుకొత్తూరు రూరల్: వజ్రపుకొత్తూరు మండలంలో భారీ వర్షాలు కురుస్తాయని, ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రాకుండా అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ పి.బాల ఆదేశించారు. ఆదివారం సీతాపురం, పెద్దబొడ్డపాడు, కొండవూరు బెండి గెడ్డ పరీవాహక ప్రాంతాన్ని, హుకుంపేట, పూడిలంక, మంచినీళ్లపేట, సువ్వలరేవు తీర ప్రాంతాల్లో పర్యటించారు. వజ్రపుకొత్తూరు మండలం రెడ్ జోన్‌లో ఉందని తీరంలో చేపల వేటకు వెల్లరాదని మత్స్యకారులను ఆదేశించారు. సచివాలయ సిబ్బంది గ్రామాల్లో ఉండాలని సూచించారు. ఎలాంటి ప్రమాద సూచనలు ఉన్నా టోల్ ఫ్రీ నంబరుకు సమాచారం ఇవ్వాలని, లేకుంటే తహసీల్దార్, ఉప తహసీల్దార్, ఆర్‌ఐ లేదా మండల కేంద్రంలోని కంట్రోల్ రూం నంబరు 9440776135కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఉప తహసీల్దార్ బాయిలపల్లి గిరిరాజ్, వీఆర్వో మోహనరావు ఉన్నారు.

అధికారులు అప్రమత్తం

కవిటి: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ఆది, సోమవారాల్లో భారీవర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. మండలానికి వర్షాలపై సత్వర చర్యలలో భాగంగా ప్రత్యేకాధికారిగా డాక్టర్ కె.అప్పలస్వామి నియమితులయ్యారు. మండలస్థాయి అధికారులతో ఆయన ఆదివారం అత్యవసరంగా సమావేశమయ్యారు. ఇద్దివానిపాలెంలో పర్యటించి మత్స్యకారులతో మాట్లాడారు. సమావేశంలో తహసీల్దార్ మురళీమోహనరావు, ఇన్‌చార్జి ఎంపీడీఓ కె.శ్రీనివాసరెడ్డి, డీటీ రామచంద్రరావు, ఈఓపీఆర్డీ శివాజీపాణిగ్రాహి, ఎంఈవో ధనంజయమజ్జి ఉన్నారు.



కవిటి: ఇద్దివానిపాలెంలో మత్స్యకారులతో సమావేశమైన ప్రత్యేకాధికారి అప్పలస్వామి

అప్రమత్తంగా ఉండాలి



కంచిలి: సిబ్బందితో సమావేశమైన ఎంపీడీవో నీరజ

కంచిలి:మూడు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, గ్రామాల్లో ప్రజల్ని అప్రమత్తం చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ నుంచి ఆదేశాలందాయని , ఉద్యోగులంతా అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో వి.నీరజ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో ఆదివారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. వినాయక నిమజ్జనం జరిగినప్పుడు కూడా చెరువులు, ఏరులలో దిగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

తక్షణం స్పందించాలి

ఇచ్ఛాపురం రూరల్: భారీ వర్షాల నేపథ్యంలో ఎలాంటి సంఘటనలు చోటుచేసుకున్నా సిబ్బంది తక్షణమే స్పందించాలని తహసీల్దార్ ఎస్.వెంకటరావు అన్నారు. తన కార్యాలయంలో పోలీస్, అగ్నిమాపక, విద్యుత్, వైద్య, వ్యవసాయ అధికారులతో అత్యవసర సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. రూరల్, టౌన్ ఎస్‌ఐలు ఇ.శ్రీనివాస్, ఇ.చిన్నంనాయుడు, డాక్టర్ వై.కల్యాణి, ఏఓ టి.భార్గవి, ఉప తహసీల్దార్ ఎస్.గురుప్రసాద్ ఉన్నారు.

అధిక వర్షాలపై సమీక్ష

కాశీబుగ్గ: పలాస మండలం, పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో అధిక వర్షాల కారణంగా ఆదివారం సాయంత్రం పలాస తహశీల్దారు కార్యాలయంలో అధికారులు ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ప్రత్యేక అధికారైన భూగర్భజలవనరుల శాఖ బి.రమణమూర్తి పాల్గొని సిబ్బంది పలు సూచనలు చేశారు. పదో తేదీ వరకు అధిక వర్షాలు కురిసే అవకాశం ఉందని అప్రమత్తం కావాలని అన్నారు. మండల స్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించామని, అందులో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పలాస తసీల్దార్ సత్యం, ఎంపీడీవో రమేష్‌నాయుడు పాల్గొన్నారు. అవసరమైతే కంట్రోల్ రూమ్ నంబర్లు.. పలాస 94414 39782, మందస 94924 16700, వజ్రపుకొత్తూరు 9440716028, పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ 98499 05790 ను సంప్రదించాలన్నారు.



ఇచ్ఛాపురం రూరల్: మాట్లాడుతున్న తహసీల్దార్ వెంకటరావు



వజ్రపుకొత్తూరు: హుకుంపేట తీరంలో మత్స్యకారులను అప్రమత్తం చేస్తున్న అధికారులు



కాశీబుగ్గ: సమీక్షిస్తున్న ప్రత్యేక అధికారి రమణమూర్తి